


# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 09-11-2025 పేజీలు : 5


## నేటి నుండి కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలు



3లో


## అంతర్ జిల్లా దొంగల ముఠా పట్టివేత..



- రిపైర్ షెడ్ లోని కారును కామారెడ్డి లో దొంగతనాలకు పాల్పడి అపహరించిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు
- : జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

3లో

## శ్రీ కాళికా దేవి, శ్రీ గోవిందమాంబ సహిత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పంచమ వార్షికోత్సవం



4లో



## ట్రాన్స్ఫార్మర్ల నుండి ఆయిల్, రాగి వైర్ల చోరీ

- గుర్తుతెలియని వ్యక్తుల బీభత్సం
- ఇద్దరు రైతుల ట్రాన్స్ఫార్మర్ల నుండి ఆయిల్, రాగి వైర్లు చోరీ
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

**ఇందల్వాయి (ప్రజా జ్యోతి):** నవంబర్ 8, ఇందల్వాయి మండల పరిధిలోని ఇందల్వాయి గ్రామ శివారులోని ఇట్టేడి బాల్ రెడ్డి,మిట్టపల్లి కిషన్ పొలంలో గల 16 KUA ట్రాన్స్ఫార్మర్ లను రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పొలంలోవున్న అట్టి ట్రాన్స్ పార్మర్లు కింద పడేసి అందులోని **తరువాయి 5లో**




## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### సీఎంఐ ప్రోవెన్షియల్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఫాదర్ పీయస్

ఎల్లారెడ్డి, నవంబర్ 8 (ప్రజా జ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని సీఎంఐ ఎడ్యూకేషన్ సొసైటి హైదరాబాద్ ప్రోవెన్షియల్ రెవరెండ్ ఫాదర్ పీయస్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి జీవదాన్ హైస్కూల్ లో సీఎంఐ ఎడ్యూకేషన్ సోసైటీ హైదరాబాద్ (సెష్) వారి ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెవరెండ్ ఫాదర్ పీయస్తో పాటు సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ జీన్స్, పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాబులను విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా క్రీడాకారుల వందనం స్వీకరించారు. **తరువాయి 4లో**



## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు

# 16 వరకు చెల్లించకపోతే 17 నుండి వంట బంద్

* సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్
* జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 8, (ప్రజాజ్యోతి) : మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహాసభ శనివారం పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంటకార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యేనైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ముదాం అరుణ్ రాజనర్సు మోహన్ దశరథ్ కృష్ణ మరియు వంట కార్మికులు పాల్గొన్నారు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయు) జిల్లా నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా సరస్వతి కార్యదర్శిగా వెంకటేష్ కోశాధికారిగా వాణి ఉపాధ్యక్షులుగా దుర్గయ్య రాజమణి ప్రమీల సహాయ కార్యదర్శులుగా పరశురాములు సత్తయ్య లావణ్య రజిత ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు మొత్తం 23 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# దేవాలయ అభివృద్ధికై విరాళం

మాచారెడ్డి, నవంబర్ 8 (ప్రజా జ్యోతి) : మాచారెడ్డి మండల కేంద్రం చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి గోల్కొండ మనీ కృష్ణారెడ్డి నిజామాబాద్ వాస్తవ్యులు వారు అనుకున్న కోరిక నెరవేరిందని స్వామివారి అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయముగా 3,21,000/ వేల రూపాయలను శనివారం శ్రీ స్వామి వారిని దర్శించుకొని విరాళాన్ని సమర్పించారు.



# జోహ్రాన్ మమ్దానీ గెలుపు నవచరిత్రకు మలుపు

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్






జె.జె.సి.పి. బాబూరావు

**కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 8, (ప్రజాజ్యోతి) :** అమెరికాలో ఇటీవల జరిగిన మేయర్ మరియు గవర్నర్ ఎన్నికల్లో డెమెక్రాట్స్ విజయ దుందుంభి మోగించారు. ఈ విజయాలను ట్రంప్ పాలనా విధానాలకు పెద్ద ఎదురుదెబ్బగా భావించవచ్చు. ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికాకు రెండవసారి అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత జరిగిన ఈ మొదటి ప్రధాన ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజానీకం ఆయన విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చాలా సృష్టంగా విదితమవుతూనే ఉంది అని చెప్పవచ్చు.

అమెరికాలో అతిపెద్ద నగరం, ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ రాజధాని అయిన న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో డెమోక్రట్ పార్టీ తరపున డెమోక్రటిక్ సోషలిస్టుగా పరిగణించబడే మొదటి దక్షిణాసియా, మొదటి భారతీయ సంతతి, మొదటి ముస్లిం అభ్యర్థి మరియు క్వీన్స్ అసెంబ్లీ సభ్యుడు అయిన 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ తొలి సోషలిస్టు మేయర్‌గా విజయం సాధించి నవ చరిత్రకు మలుపుగా నిలిచారు. ఆయన అమెరికాలో సరికొత్త రాజకీయాలకు నాంది పలికాడు అని నిర్దిష్టంగా చెప్పవచ్చు.1892 తరువాత ఎన్నికైన ఒక యువ మేయర్‌గా కూడా జోహ్రాన్ మమ్దానీ సరికొత్త చరిత్ర సృష్టించి యువతకు ఆదర్శంగా నిలిచారు అని సగర్వంగా చెప్పవచ్చు. న్యూయార్క్ రాష్ట్ర మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో మరియు రిపబ్లికన్ అభ్యర్థి కర్టిస్ స్లివాను ఓడించి జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించడం యావత్ అమెరికా చరిత్రలోనే విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.జోహ్రాన్ మమ్దానీ 1991 అక్టోబర్ 18 నాడు మహమూద్ మమ్దానీ, మీరా నాయర్ దంపతులకు ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లి మీరా నాయర్ ప్రముఖ భారతీయ అమెరికన్ దర్శకురాలుగా ప్రసిద్ధి పొందారు. జోహ్రాన్ మమ్దానీ ఏడేళ్ల వయసులో తల్లిదండ్రులతో కలిసి న్యూయార్క్‌కు వెళ్లి 2018 లో అమెరికా పౌరసత్వం పొందాడు. ఆయన బౌడోయిన్ కళాశాల నుండి ఆఫ్రికన్ స్టడీస్‌లో డిగ్రీతో పట్టభద్రులయ్యారు. 2020లో తొలిసారిగా న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడిగా ఆయన ఎన్నికయ్యాడు. జోహ్రాన్ మమ్దానీ సామ్రాజ్యవాద దేశంలో తనకు తాను 'డెమోక్రటిక్ సోషలిస్ట్' అని సగర్వంగా చెప్పుకున్నారు. అయితే డెమోక్రాటిక్ పార్టీ తరపున న్యూయార్క్ మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండు మందిని వెనక్కునెట్టి జూన్ 24 నాడు మమ్దానీ ఎన్నిక కావడం నుండి మేయర్ ఎన్నికల చివరి నాటి వరకు అధ్యక్షుడు ట్రంప్ ఆయనను లక్ష్యంగా చేసుకుని 'జ్యూ హేటర్' గాను, 'కమ్యూనిస్ట్' గాను, రాడికల్ డెమోక్రటిక్ గాను, యూదు వ్యతిరేకుడు గాను రకరకాలుగా గాఢమైన విమర్శలతో అభివర్ణించాడు. 'జోహ్రాన్ మమ్దానీ గెలిస్తే అమెరికన్ సమాజంలో ఆర్థిక, సామాజిక విపత్తు సంభవిస్తుంది అని, భయోత్పాతాలు సృష్టించబడతాయి' అని అధ్యక్షుడు ట్రంప్ ప్రజలను ఆందోళనలకు గురి చేసిన తీరు అహేతుకతకు అద్దం పట్టింది అని సృష్టీకరించవచ్చు. అంతిమంగా న్యూయార్క్‌కు చట్టబద్ధంగా రావాల్సినవి తప్ప ఫెడరల్ ఫండింగ్ ఇవ్వకుండా ఆపివేస్తాను అని ట్రంప్ బెదిరించినను ఆ బెదిరింపులను ఖాతరు చేయని న్యూయార్క్ ప్రజలు జోహ్రాన్ మమ్దానీకే పట్టం కట్టడం పట్ల ప్రజలకు ఆయన పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుంది అని ఘంటాపథంగా చెప్పవచ్చు.న్యూయార్క్ నగరంలో 'ప్రజా సంక్షేమమే ధ్యేయం' అని జోహ్రాన్ మమ్దానీ ప్రకటించారు. విద్య, వైద్యం, గృహ వసతి వంటి మౌలిక రంగాలు ప్రైవేటీకరించబడడం మూలంగా ముఖ్యంగా శ్రామిక ప్రజానీకం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి ఆరోగ్యం, పబ్లిక్ స్కూళ్ల బలోపేతం, ఇంటి అద్దెల నియంత్రణ, కనీసవేతన అమలు, ఉచిత ప్రజా రవాణా, కార్మిక హక్కుల అమలు మరియు వలస కుటుంబాల వారికి రక్షణ కల్పించడం మొదలైన హామీలు ఆయన ప్రకటించారు. ధనికులపై పన్నులు పెంచి, ఆ నిధులతో ప్రభుత్వ కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తానని ఆయన వాగ్దానం చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఆ రకంగా ఆయన ప్రకటించిన ప్రజా సంక్షేమ హామీలు ప్రజలను విశేషంగా ఆకట్టుకోవడం మూలంగా ఆయనను విజయం సులువుగానే వరించింది అని చెప్పవచ్చు. ఉదారవాద పురోగామి ఎజెండాతో ప్రచారం నిర్వహించిన జోహ్రాన్ మమ్దానీకి ప్రజలు పట్టం కట్టడం 'డెమాక్రటిక్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది' అని నిస్సందేహంగా చెప్పవచ్చు. జోహ్రాన్ మమ్దానీ మేయర్ గాను ఎన్నిక కాగానే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మాటలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా 'ఎన్నికల్లో విజయం ఓ చారిత్రాత్మక క్షణం. అణచివేతకు గురైన దేశ ఆత్మ జాగృతమై తన గొంతుక వినిపించిన అద్భుత క్షణం ఇది. ఈ కొత్త శకంలో న్యూయార్క్ ప్రజలు స్పష్టత, దార్శనికత, ధీరత్వంతో కూడిన నాయకత్వాన్ని చూస్తారు. పాత శకాన్ని వదిలి కొత్త శకాన్ని అనుసరించినప్పుడు సుదీర్ఘంగా అణచివేతకు గురైన జాతి గళం విప్పినప్పుడు ఇలాంటి క్షణాలు చాలా అరుదుగా మాత్రమే సంభవిస్తాయి. ఇప్పుడు మనం ఒక నవ శకంలోకి అడుగుపెడుతున్నాం. ఈ కొత్త శకంలో న్యూయార్క్ ప్రజలు స్పష్టత, దార్శనికత, ధీరత్వంతో కూడిన నాయకత్వాన్ని చూస్తారు' అనే నెహ్రూ వ్యాఖ్యలను ఆయన ఉటంకించడం తద్వారా నవచరిత్రకు మలుపుగా నిలిచారు అని చెప్పవచ్చు. ఆ క్రమంలోనే 'న్యూయార్క్ నగర మేయర్ ఎన్నిక రాజకీయ రాజవంశాన్ని కూల్చివేసింది. ఇకపై మా పోరు మరింతగా పెరుగుతుంది. ఈ తీర్పు మార్పుకు సంకేతంగా నిలిచింది. మా భవిష్యత్తు మా చేతుల్లోనే ఉంది' అని జోహ్రాన్ మమ్దానీ వ్యాఖ్యానించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అమెరికాలో సంప్రదాయ వాద భావజాలం వేళ్లూనుకుంటున్న తరుణంలో వామపక్ష సమర్థకులు డెమోక్రటిక్ పార్టీ వైపుగా పయనించడాన్ని చాలా సృష్టంగా గమనించవచ్చు. 'డెమోక్రటిక్ పార్టీలో ఉన్న పురోగామి శక్తులు నీరుగారిపోకుండా మరింతగా తమ స్థానాన్ని పటిష్టపరుచుకొనేందుకు జోహ్రాన్ మమ్దానీ సాధించిన విజయం ఎంతగానో స్ఫూర్తినిస్తుంది' అని చెప్పవచ్చు. పెట్టుబడిదారి మరియు సామ్రాజ్యవాద విధానాలకు 'ప్రత్యామ్నాయ సంకేతం'గా జోహ్రాన్ మమ్దానీని భావించవచ్చు. అయితే ఆయన గెలుపుని స్వల్ప విజయంగానే భావించవచ్చు. ఏది ఏమైననూ డెమోక్రటిక్ పార్టీలోనే అనేక సవాళ్లను అధిగమించి ఆయనే సాధించిన విజయం ప్రపంచవ్యాప్తంగా 'కమ్యూనిస్టులకు కాంతిరేఖ'గా కనిపించడం మూలంగా హర్షాతిరేకాలు మిన్నంటాయి. మొత్తంగా న్యూయార్క్ మేయర్ ఎన్నిక అమెరికా చరిత్రలోనే విశిష్ట ప్రాధాన్యతని సంతరించుకుంది. నేడు అమెరికాలోని ప్రజానీకం ముఖ్యంగా యువతి కమ్యూనిజంపై ఆసక్తిని కనబరచడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ క్రమంలోనే 'అమెరికాలో సామ్రాజ్యవాద శక్తులు విజృంభిస్తున్న వేళ న్యూయార్క్ మేయర్ గాను జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష శక్తులకు ఎడారిలో ఒయాసిస్సుల నూతన ఉత్సాహాన్ని అందించింది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. అంతిమంగా 'న్యూయార్క్ మేయర్ గాను జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రపంచవ్యాప్తంగా సోషలిస్ట్ శక్తుల ప్రాముఖ్యతను ప్రపంచ వేదిక మీదికి తీసుకువచ్చి నవచరిత్రకు మలుపుగా నిలిచింది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.




# అంతర్ జిల్లా దొంగల ముఠా పట్టివేత

* **రిపైర్ షెడ్ లోని కారును కామారెడ్డి లో దొంగతనాలకు పాల్పడి అపహరించిన నిందితుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు..**
* **జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి గ్రామ శివారులో పాత ఎన్హెచ్ ఎన్ హెచ్ 7 రోడ్డు పక్క ఉన్న ఆటో ఎలక్ట్రికల్ షాపు (రేకుల షెడ్డు) లో గుర్తు తెలియని వ్యక్తులు రేకులను తొలగించి షెడ్ లోపలకి చొరబడి షెడ్డు నుండి కారు, వెహికిల్ స్కాన్నర్స్, బ్యాటరీలు, ఏసి ప్యానెల్ , సీసీటీవీ, డిస్క్ లను దొంగిలించినారని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు మేరకు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిచడం జరిగింది. ఈ కేసు, ఇటీవల దేవునిపల్లి పోలీసు స్టేషన్, కామారెడ్డి పట్టణ పిఎస్ ల పరిదిలో జరిగిన కొన్ని దొంగతనాల నేరస్తులను పట్టుకోవడానికి కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర ఆదేశాలమేరకు కామారెడ్డి ఎ ఎస్పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో 1)కామారెడ్డి రూరల్ సిఐ రామన్, 2) సిసిఎస్ సిఐ శ్రీనివాస్, 3) దేవునిపల్లి ఎస్ఐలు రంజిత్, భువనేశ్వర్, 4) సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్ లలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి టీవీ కేమరాల ద్వారా, ఇతర సాంకేతిక సమాచారం ఆధారంగా శనివారం గుర్తించారు. నర్సన్నపల్లి కమాన్ దగ్గర మరలా నేరం చేద్దామని అనుమనస్పదముగా తిరుగుతుండగా నిందితులను చాకచక్యంగా పట్టుకొని విచారించగ వారు జిల్లాలోని దేవునిపల్లి, కామారెడ్డి, సదాశివనగర్, భిక్కనూర్ పిఎస్ పరిధిలో నిందితులు చేసిన 15 దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది. నిజామాబాద్ లోని రెంజల్, నిర్మల్ జిల్లాలోని బాసర పోలీస్ స్టేషన్ ల పరిదిలో నేరాలు చేసిన విషయాలు బయటపడ్డ వారిని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరుపరచుతున్నట్లు తెలిపారు.

**నిందితుల వివరాలు:**

ఏ1) షేక్ రఫీక్ ,
ఏ2) షేక్ ఖాదర్ ,
ఏ3) షేక్ ఖయ్యూమ్,
4) బండారి అశోక్,
ఏ5) షేక్ అజ్జు,

స్వాధీనపు వివరాలు:
ఒక కారు, 3 బైక్ లు, 2,స్పానర్ లు, 3,ఇనుప రాడ్ లు, ఒక సుత్తె,స్క్రూ డ్రైవర్ టైప్ వెపన్, డీజిల్ క్యాన్, 1, వాహన డయగ్నస్టిక్ స్కానర్, 4 మొబైల్ ఫోన్లు

ఆపరేషన్ను విజయవంతంగా ముగించడంలో కామారెడ్డి రూరల్ సి.ఐ.రామన్, సి.సి.ఎస్ సి.ఐ శ్రీనివాస్, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైలు రంజిత్ మరియు భువనేశ్వర్, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్, ప్రవీన్ ఎస్సై (పి పి బి), ఐ టి సెల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సి.సి.ఎస్ సిబ్బంది కిషన్, రాజవీర్ (హెచ్‌సీ), గణపతి, లక్ష్మీకాంత్, రవి, స్వామి, శ్రీనివాస్, మైసయ్య, శ్రావణ్ కుమార్, రాజేంద్ర కుమార్, అలాగే దేవునిపల్లి పిఎస్ హెచ్‌సీ కృష్ణారెడ్డి, పీసీలు రవికిరణ్, రాము లు చూపిన సమన్వయం, చురుకుదనం నిబద్ధతను జిల్లా ఎస్పీ అభినందించారు.

# నేటి నుండి కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలు

రామారెడ్డి, నవంబర్ 08 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండలకేంద్రంలోని ఇసన్నపల్లి రామారెడ్డి ఇరు గ్రామాలలో కొలువై ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి జన్మదిన బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఈనెల 13 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో పాత్రులు కావాలని కార్యానిర్వాహణాధికారి ప్రభు రామ్ చంద్రం, పూజారి శ్రీనివాస్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ లక్మన్,నాగరాజు,భారత్, ఆలయ సిబ్బంది తెలిపారు.





## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి
# జన్మదిన వేడుకలు

నాగిరెడ్డి పేట్, నవంబర్ 8 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని,నిత్యం ప్రజా సేవలో నిమగ్నవుతు రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, మైనారిటీ అధ్యక్షుడు ఇమాం,నాయకులు సురేందర్ గౌడ్,ప్రభాకర్,షాహిద్ పాషా,నారాయణ రెడ్డి, జీవరత్నం, లింగం,ఖలీమ్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గాంధారిలో
## చుమన్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు

గాంధారి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలోని శనివారం సయ్యద్ చుమన్ షావలి దర్గా ఉరుసు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత మసీద్ నుండి దర్గా వరకు, ముస్లింలు, గుర్రం పై పెద్ద ఎత్తున ఊరేగింపుగా పాల్గొన్నారు. ప్రార్థనలు, దువాలు నిర్వహించి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాజీ కోఆప్షన్ సభ్యుడు ముస్తాఫా మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహించే ఉరుసు ఉత్సవాలు భక్తులలో విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు.



దర్గా పరిసరాలను విద్యుత్ దీపాలతో అలంకరించగా, రాత్రివేళ దర్గా ఆవరణం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి వాతావరణాన్ని మరింతగా ఉజ్వలంగా మార్చారు.



## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



భిక్కనూరు, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు పట్టణంలోని చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ , బీసీ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడు గుడిసె చిన్నయాదగిరి, తుడుంజీవన్, మద్దూరి రవి, లింబాద్రి, గంగల భూమయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.





## శ్రీ కాళికా దేవి మరియు శ్రీ గోవిందమాంబ సహిత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పంచమ వార్షికోత్సవం



బీబీపేట్ మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 8 : బీబీపేట మండల కేంద్రంలో శ్రీ కాళికా సమేత కమటేశ్వర స్వామి సహిత మరియు గోవిందమాంబ సహిత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ పంచమ వార్షికోత్సవంలో భాగంగా విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో శనివారం మొదటి రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ మరియు దేవతామూర్తులను పంచామృతాలతో అభిషేకం చేయడం జరిగింది. అనంతరం 7 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురారోపణం, రక్షాధారణ, అఖండ స్థాపన, స్థాపిత దేవత మండప ఆరాధన జరిపించడం జరిగింది. అనంతరం ఉదయం 10 గంటలకు అగ్నిస్థాపన, శ్రీలక్ష్మిగణపతి హోమం, మరియు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆవాహనం, మరియు కాళికాదేవి హోమం జరిపించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు మరియు బీబీపేట మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి

* **సీఎంఐ ప్రోవెన్షియల్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఫాదర్ పీయస్**








ఎల్లారెడ్డి, నవంబర్ 8,( ప్రజా జ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని సీఎంఐ ఎడ్యూకేషన్ సొసైటి హైదరాబాద్ ప్రోవెన్షి యల్ రెవరెండ్ ఫాదర్ పీయస్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి జీవదాన్ హైస్కూల్ లో సీఎంఐ ఎడ్యూకేషన్ సోసైటీ హైదరాబాద్ (సెష్) వారి ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెవరెండ్ ఫాదర్ పీయస్తో పాటు సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ జీన్స్, పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాబులను విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా క్రీడాకారుల వందనం స్వీకరించారు. ఆతర్వాత క్రీడాపతాకం ఎగురవేసి, జ్యోతి వెలిగించి, క్రీడలు ప్రారంభించారు. క్రీడల ప్రారంభం కంటే ముందు విద్యార్థినిలు ప్రదర్శించిన స్వాగత నృత్యం అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలలో పాల్గొనాలని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలను, ఓటమి గెలుపుకు నాంది కావాలని సూచించారు. ప్రతి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఆతర్వాత ముందుగా 100 మీటర్ల పరుగు పందెం ను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సీఎ ఐ సోసైటీ పరిధిలోని ఆరు హైస్కూల్ల క్రీడాకారులకు ఆయా పాఠశాలల పీఈటీలు 100, 200,400 మీటర్ల పరుగు పందెం, కబడ్డీ, ఖో ఖో (బాలుర, బాలిక) , షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్, తదితర పోటీలను విజయవంతంగా నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారుల జట్లకు బహుమతులను స్థానిక ఎస్ఐ బొజ్జ మహేష్ అందజేశారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఐ ఎడ్యుకేషన్ సొసైటి ప్రెసిడెంట్ రెవరెండ్ ఫాదర్ పీయస్ సెక్రటరీ ఫాదర్ జీన్స్, జీవదాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ జోబిష్, ఆరు స్కూళ్ల ప్రిన్సిపాల్ లు, జీవదాన్ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీకాంత్, సతీష్, భాగ్య లక్ష్మి, నిర్మల, పీఈటీ నాగరాజు, మాణిక్య ప్రభు, సంతోష్, నవాబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రంలో అగ్నిప్రమాదం

* **కాలిపోయిన ఖాళీ ధాన్యం బస్తాలు...**





నాగిరెడ్డిపేట్, నవంబర్ 8 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో అగ్ని ప్రమాదం సంభవించి, ఖాళీ ధాన్యం బస్తాలు కాలిపోయినట్లు ఏపీఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు. శనివారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచారంలో ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్న నిర్వహిస్తునటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటించడంతో అగ్ని ప్రమాదం సంబవించిందని, ఈ అగ్ని ప్రమాదంలో సుమారుగా 3500 లు కొత్త ఖాళీ ధాన్యం బస్తాలతో పాటు నాలుగు టార్పాలిన్స్ ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయని వారు తెలిపారు. వీటివిలువ సుమారు 2లక్షల రూపాయలు ఉంటుందని ఏపీఎం తెలిపారు. ఈ ప్రమాదంపై గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారని తెలిపారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# ట్రాన్స్ఫార్మర్ల నుండి ఆయిల్, రాగి వైర్ల చోరీ

* **గుర్తుతెలియని వ్యక్తుల బీభత్సం**
* **ఇద్దరు రైతుల ట్రాన్స్ఫార్మర్ల నుండి ఆయిల్, రాగి వైర్లు చోరీ**
* **ఆందోళన వ్యక్తం చేస్తున్నా రైతులు**



ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 8 : ఇందల్వాయి మండల



పరిధిలోని ఇందల్వాయి గ్రామ శివారులోని ఇట్టేడి బాల్ రెడ్డి, మిట్టపల్లి కిషన్ పొలంలో గల 16 KUA ట్రాన్స్పార్మర్ లను రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పొలంలోవున్న అట్టి ట్రాన్స్ పార్మర్లు కింద పడేసి అందులోని ఆయిల్, రాగి తీగలను దొంగలిచ్చినారని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ లోని ఎస్సై జి సందీప్ కు ఇందల్వాయి మండల విద్యుత్ శాఖ ఏఈ పండరీనాథ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ ప్రారంభించడం జరిగిందని ఎస్సై జి సందీప్ తెలిపారు.

* **ట్రాన్స్ఫార్మర్ల ఆయిల్ దొంగలను త్వరలో పట్టుకోవాలని బాధితుల వేడుకోలు**

రైతులు బాల్ రెడ్డి, మిట్టపల్లి కిషన్ లా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ట్రాన్స్పార్మర్ల నుండి ఆయిల్, రాగి వైర్లు, దొంగిలించిన వ్యక్తులను తొందర్లోనే పట్టుకొని తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు.

## డబ్బుల విషయంలో గొడవపడి చికిత్స పొందుతూ ఒకరి మృతి




నిజామాబాద్ రూరల్ : నవంబర్ 8 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి మండలం దూస్గాం గ్రామానికి చెందిన జువ్వెడ సుమన్, జూకంటి గంగారాం మధ్య డబ్బుల విషయంలో బుధవారం రాత్రి గొడవపడి సుమన్, గంగారామును(46) కర్రతో కొట్టడంతో తలకు బలమైన గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించాడు. నిందితుడు సుమను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా నేరస్తుడైన సుమన్కు 14 రోజుల రిమాండ్ విధించారని డిచ్పల్లి సీఐ కె వినోద్, ఎస్సై షరీఫ్ తెలిపారు.

## మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలకు నాయకులు దూరం ఎందుకో..?

ఇందల్వాయి, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 8 : ఇందల్వాయి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు ఇప్పటివరకు జరిపే నాయకులు కరువయ్యారని నాయకులు కార్యకర్తలు ఆచార్యర్యం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇందల్వాయి మండలంలో ఎంతవరకు సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకపోవడం పట్ల నాయకులు, కార్యకర్తలు విడ్డూరం వ్యక్తం చేస్తున్నట్లు వినికిడి. ఇలాగే కొనసాగితే మండలంలో కాంగ్రెస్ పార్టీ పైన ఉన్న నమ్మకం సన్నగిల్లుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీలో విభేదాలు నాయకత్వ లక్షణాలు ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థలలో భారీ నష్టం కోల్పోవాల్సిన పరిస్థితులు, అవకాశాలు ఉండే అవకాశం ఉంది.



# మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామారెడ్డి, నవంబర్ 08, (ప్రజా జ్యోతి) : రామారెడ్డి కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు సంతోషాన్ని కలిగించే విధంగా విధివిధానాలను అమలు చేస్తున్నారు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కార్యకర్తలు ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, ఏఎంసీ డైరెక్టర్ ఎండి రావుఫ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, మండల ఉపాధ్యక్షులు ల్యాగల ప్రసాద్, మండల ముఖ్య సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ పిప్పరి గణేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నామాల రవి, ఉపాధ్యక్షులు కామారెడ్డి రవి, జనరల్ సెక్రటరీ గాండ్ల నర్సింలు, బండి ప్రవీణ్, మండల ముఖ్య సలహాదారులు రంగు రవీందర్ గౌడ్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బిపేట నరసింహులు, బీసీ సెల్ సలహాదారులు అంబాయి దేవి దాస్, ఆయా గ్రామాల సీనియర్ కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి



నాగిరెడ్డిపేట్, నవంబర్ 8 (ప్రజాజ్యోతి) : జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రొడ్డ రత్నవ్వ(70) తన కూతురు సాయవ్వ వద్ద నివసించేది కాగా రత్నవ్వ వయస్సు భారంతోపాటు, ఆరోగ్య సమస్యలతో బాధ పడుతూ ఇంటివద్ద ఉండేదాని, శుక్రవారం సాయవ్వ తన భర్తతో కలిసి వడ్ల కల్లాల దగ్గరికి వెళ్లగా ఇంటి వద్ద రత్నవ్వ ఒంటరిగా ఉండడంతో పురుగుల మందు తాగి ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉండడంతో వెంటనే మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిగ అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి పేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగ, చికిత్స పొందుతూ రత్నవ్వ మృతి చెందిదని మృతురాలి కూతురు సాయవ్వ పిర్యాదులో తెలిపారు. కూతురు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



రేవంత్ రెడ్డి పుట్టినరోజు ఔషధ గుణాలు కలిగిన
# మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు



నిజాంబాద్ రూరల్, నవంబర్ 8 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని ఆశ్రమ పాఠశాలలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఔషధ గుణాలు కలిగిన వేప, ఉసిరి, రాగి, జామ, అల్లనేరెడి, మొక్కలను నాటిన కాంగ్రెస్ నాయకులు. మండలంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మధ్యలో మొక్కలు నాటి విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఏ విధంగా అయితే ఉపయోగపడతాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా ఔషధ గుణాల వంటి పథకాలతో ప్రజలకు



పనిచేస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల ప్రధాన కార్యదర్శి గ్యామ శోభన్, యూత్ వైస్ ప్రెసిడెంట్ మొట్టల రామ్, మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, హుస్సేన్ నగర్ తీనేటి జీవన్, రమేష్, విద్యార్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పుట్టినరోజును
## ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ

నిజామాబాద్ రూరల్: నవంబర్ 8 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. శనివారం మండల కేంద్రమైన తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఒకరికొకరు కేక్ అందించుకొని టపాకాయలు పేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ వీర్, వైస్ ప్రెసిడెంట్ మొట్టల రామ్, ఓబిసి జనరల్ సెక్రెటరీ గ్యామ శోభన్, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, చేపూరి రాజేందర్ గౌడ్, కొలిప్యాక రాజు, సలీం, తదితరులు పాల్గొన్నారు.

# తస్మాత్ జాగ్రత్త..
## లక్కీడ్రాలు, బంపర్ డ్రాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

* **బాల్కొండ ఆర్ సి**
**బాల్కొండ ప్రజా జ్యోతి**
**నవంబర్ 8**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో
వినియోగధారులు తస్మాత్ జాగ్రత్త
సమాచారం ఇస్తే కేసులు చేస్తాం
సీ.ఐ సత్యనారాయణ




అమాయక వినియోగదారులకు అరచేతిలో వైకంఠం చూపిస్తామని అబద్దాలు చెప్పి లక్కీ డ్రా, బంపర్ డ్రాల పేరు చెప్పి మోసం చెయ్యాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని భీమ్ గల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. భీమ్ గల్ సర్కిల్ పరిధిలో రియల్టార్లు, వాహన షో రూమ్ వాళ్ళు, ఇతర దుకాణాల వ్యాపారులు కొందరు వినియోగధారులను మోసం చేసేందుకు లక్కీ, బంపర్ డ్రా లు నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్సై సందీప్ తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఐ మాట్లాడుతూ తమ అమ్మకాలను విచ్చలవిడిగా పెంచుకోవడానికి ఈ డ్రా ల పేరిట మోసం చేసేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భీమ్ గల్ సర్కిల్ పరిధిలోని మోర్తాడ్, కమ్మర్ పల్లి లో ఇలాంటి డ్రా లు నిర్వహిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఎక్కడైన, ఎవ్వరైన ఇలాంటి లక్కీ, బంపర్ డ్రాలు నిర్వహించిన తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. డ్రా నిర్వాహకుల మాయమాటలకు మోసపోవద్దని అన్నారు. ఈ లక్కి డ్రాల నిర్వహణ చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాలున్నాయని ఆయన వెల్లడించారు. ఇలాంటి డ్రాల నిర్వాహకులు ప్రజల వద్ద తమ టార్గెట్ డబ్బులను గుంజి పారిపోవడం, ఐ. పీ పెట్టడం చేస్తారని సీ. ఐ తెలిపారు. అందుకే ప్రజలు ఇలాంటి మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి, నవంబర్ 08,( ప్రజా శంఖారావం ): మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్ వాళ్ళ మామ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని లోలం గ్రామానికి చెందిన సీఐ నరేష్ వాళ్ళ అమ్మ మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోదర్యం కల్పిస్తూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రమేష్ నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, ఉపాధ్యక్షులు బిరిష్ శెట్టి, బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ ఘుడ్కోలు శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి చింతాల దాసు, రాష్ట్ర సీనియర్ నాయకులు పాశం కుమార్, ఆరేటి రఘు శేఖర్ కొండ కృష్ణ. మాజీ ఎంపీటీసీ సుధీర్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో
## కేజీబీవీ విద్యార్థినిలకు మోసాలపై అవగాహన




నిజామాబాద్ రూరల్ : నవంబర్ 8 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థినిలకు శనివారం ఎస్సై జె రామకృష్ణ ఆధ్వర్యంలో మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో తమను తాను ఏ విధంగా రక్షించుకోవాలి, సోషల్ మీడియా సైబర్ నేరాలలో ఆడవాళ్లు చిన్న పిల్లలు ఏ విధంగా బలవుతున్నారనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే చిట్టి పై రాసి బాక్స్ లో వేసినట్లయితే వారి సమస్యలను గోప్యంగా పరిష్కరిస్తామని ఎస్సై రామకృష్ణ విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ షేక్ పర్వీన్ విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.